ధర్మం యొక్క సారాంశం మంచి ప్రవర్తన (అఖ్లాక్) లో వ్యక్తమవుతుంది, అయితే పాపం అనేది నీ హృదయంలో నీకు అసౌకర్యాన్ని కలిగించేది, మరియు నీవు దానిని ఇతరులకు బహిర్గతం చేయడాన్ని అసహ్యించుకునేది”

అన్’నవ్వాస్ ఇబ్న్ సిమ్’ఆన్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం: “నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ధర్మం మరియు పాపం గురించి అడిగాను, వారు ఇలా జవాబిచ్చారు: "ధర్మం యొక్క సారాంశం మంచి ప్రవర్తన (అఖ్లాక్) లో వ్యక్తమవుతుంది,
అయితే పాపం అనేది నీ హృదయంలో నీకు అసౌకర్యాన్ని కలిగించేది, మరియు నీవు దానిని ఇతరులకు బహిర్గతం చేయడాన్ని అసహ్యించుకునేది”. [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ధర్మము మరియు పాపమును గురించి ప్రశ్నించడం జరిగింది. ఆయన (స) ఇలా అన్నారు: ధర్మము యొక్క అతి గొప్ప లక్షణాలు: సత్శీలము కలిగి ఉండుట, తద్వారా అల్లాహ్ పట్ల దైవభీతి కలిగి ఉండుట; హాని, కీడు, మొదలైన వాటిని సహించడం ద్వారా ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండుట; అతిగా ఆగ్రహానికి గురి కాకుండా ఉండుట; ఉల్లాసమైన ముఖం; దయగల మాటలు; బంధుత్వములను నిభాయించుట; విధేయత; నీతి, మంచి సహవాసం మరియు సాంగత్యము. ఇక పాపకార్యాల విషయానికి వస్తే, ఇది ఆత్మలో కదిలే మరియు ఊగిసలాడుతూ ఉండే అనుమానాస్పద విషయాలను సూచిస్తుంది, ఏ విషయం కారణంగా హృదయం ఎప్పుడూ తేలికగా ఉండదో; హృదయంలో ఎపుడూ అది సందేహాస్పదంగానే ఉంటుందో, అది పాపం అని హృదయం ఎప్పుడూ భయపడుతూ ఉంటుందో; మరియు ఆ విషయం యొక్క వికారత్వాన్ని బట్టి దానిని సమాజంలోని ఉన్నత వర్గాలకు, లేదా ఉత్తమమైన మరియు పరిపూర్ణమైన వ్యక్తులకు తెలియడాన్ని ఇష్టపడదో ఇది అటువంటి విషయం. ఇలా ఎందుకంటే ఆత్మకు తన మంచి లక్షణాలను ప్రజలకు చూపించాలనే సహజ కోరిక ఉంటుంది. కనుక తన కొన్ని చర్యలను, ఆచరణలను ప్రజలకు తెలియజేయడం, లేక వారికి తెలియడం ఆత్మ ఇష్టపడనప్పుడు అటువంటి చర్య, ఆచరణ పాపం అనబడుతుంది. అందులో ఎటువంటి మంచీ ఉండదు.

http://www.sunnah.global/hadeeth/te/show/4308